క్లుప్తంగా

వీధి బాలలను బడిలో చేర్పించండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ గీతావాణి

ఆదోని రూరల్: బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేలా హెచ్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్పీలు ప్రత్యేక చొరవ చూపాలని ఎంపీడీఓ గీతావాణి సూచించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో మండలంలోని హెచ్ఎంలు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్పీలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. సోమవారం కలెక్టర్ నిర్వహించిన సమావేశంలో.. వీధి బాలలను గుర్తించడంలో ఆదోని, ఎమ్మిగనూరు ప్రాంతాలు వెనకబడి ఉన్నాయని బుధవారం లోపు టార్గెట్ రీచ్ చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఇంటినీ సర్వే చేసి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించి వివరాలను స్టూడెంట్ ఇన్ఫోలో నమోదు చేయాలని సూచించారు. అలాగే ఇతర రాష్ట్రాల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలు నమోదు చేయాలన్నారు. పదో తరగతి ఫెయిలైన విద్యార్థులను సైతం పాఠశాలలో చేర్పించాలన్నారు. ఎంఈఓలు శివరాములు, శ్రీనివాసులు, హెచ్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఆదోని సెంట్రల్: విద్యారంగ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షాబీర్‌బాషా, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడే బి.సూర్య, ఏఐఎస్ఏ డివిజన్ ప్రధాన కార్యదర్శి అనిల్, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పి.రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు మంగళవారం విద్యారంగ సంస్థల బంద్ కార్యక్రమం చేపట్టారు. అలాగే ఎమ్మిగనూరు సర్కిల్ నుంచి భీమాస్ కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. వారు మాట్లాడుతూ.. సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనంతో పాటు విద్యార్థులకు వసతి సౌకర్యాలను కల్పించాలన్నారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని, డిగ్రీలో సింగిల్, మేజర్ సబ్జెక్టుల కోర్సులను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు దస్తగిరి, మల్లికార్జున, లక్ష్మినారాయణ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సూర్య తేజ, నూర్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్‌సీసీ శిక్షణకు ఎంపిక



విద్యార్థులను ఎన్‌సీసీకి ఎంపిక చేస్తున్న మేజర్ వైవీకే చంద్రశేఖర్ రెడ్డి

ఆదోని సెంట్రల్: విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని మేజర్ వైవీకే చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. మంగళవారం పురపాలక ఉన్నత పాఠశాల, నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల, ఆర్ఆర్ లేబర్ కాలనీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహించి 100 మంది విద్యార్థులను ఎన్‌సీసీ శిక్షణకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం అందించే ఎన్‌సీసీ సర్టిఫికెట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆర్మీ, మిలటరీలో చేరాలనుకునే వారికి ఈ శిక్షణ ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి దేశ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్‌సీసీ ట్రైనర్స్ అప్పారావు, దేవేంద్రసింగ్, దీంబ్రి, సుజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లపై సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న అధికారులు

మంత్రాలయం: ఆగస్టు నెలలో జరగబోయే శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా పలు స్వచ్ఛంద సంస్థలతో శ్రీమఠం మేనేజర్లు వెంకటేష్‌జోషి, శ్రీనివాసరావు, శ్రీపతాచార్ సమావేశం నిర్వహించారు. భక్తుల రద్దీ సమయంలో వివిధ ప్రాంతాల్లో వలంటీర్లు అందించాల్సిన సేవలపై చర్చించారు. అధికారులు ఈరన్న, హరినాథ్, గురుపాదసేవా ఇన్‌చార్జ్, వసతి సముదాయాల ఇన్‌చార్జ్, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, శానిటరి సూపర్‌వైజర్లకు వసతి, పని చేయాల్సిన ప్రదేశాలను సూచించి వారికి ఐడీ కార్డులను త్వరలోనే అందజేస్తామన్నారు.

‘జగనన్న సురక్ష’.. సంక్షేమ రక్ష



లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్

ఆదోనిటౌన్: జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం ముగింపు సమావేశాన్ని 41, 42 వార్డుల పరిధిలోని హనుమాన్ నగర్, నీలకంఠేశ్వర స్వామి కల్యాణ మండపంలో అసిస్టెంట్ కమిషనర్ అనుపమ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం 990 మందికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అందులో 490 ఆదాయం, 500 కుల, 64 ఇతరత్రా సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ మాట్లాడారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎవరికీ ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సేవలకు ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని, అది చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, జనసేన నేత పవన్‌కళ్యాణ్ విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన వలంటీర్, సచివాలయ వ్యవస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేయడం తగదన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పరిష్కరించేందుకు అండగా ఉంటానని చెప్పారు. పట్టణంలో త్వరలోనే టిడ్కో ఇళ్ల పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించనున్నామని చెప్పారు. జగనన్న కాలనీల్లో 10,200 మందికి ఇళ్ల పట్టాలు, పక్కా ఇళ్ల మంజూరు, 4,720 టిడ్కో ఇళ్లు పంపిణీ చేయనున్నామని వెల్లడించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, మార్కెట్ యార్డు చైర్మన్ మజర్‌అహ్మద్, వైస్‌చైర్మన్ తిమ్మప్ప, కౌన్సిలర్లు సీహెచ్ లోకేశ్వరి, ఇందు, నాయకులు శ్రీనివాసులు, పద్మ, లలిత, నాగరాజు, రాజేశ్వరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోసిగి: అర్హత కలిగిన వంద శాతం మందికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారని ఎంపీపీ ఈరన్న పేర్కొన్నారు. మంగళవారం కోసిగి మండలంలోని చిర్తనకల్లు గ్రామంలో ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, సాతనూరు గ్రామంలో తహసీల్దార్ రుద్రగౌడ ఆధ్వర్యంలో సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఎంపీపీ ఈరన్న, మండల కన్వీనర్ బెట్టన గౌడల చేతుల మీదుగా దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

కౌతాళం: మండల కేంద్రంలోని సచివాలయం-1లో ఎంపీడీఓ సుబ్బారాజు బృందం, సచివాలయం-2లో తహసీల్దారు రామేశ్వర్ రెడ్డి బృందం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రజల దరఖాస్తులను అక్కడికక్కడే పరిశీలించి వివిధ రకాల సర్టిఫికెట్లు మంజూరుచేశారు. గ్రామ సర్పంచ్ పాల్ దినకర్ అధ్యక్షత వహించగా ఎంపీపీ అమరేష్



లబ్ధిదారులకి సర్టిఫికెట్ అందజేస్తున్న ఎంపీపీ ఈరన్న



కౌతాళంలో ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ, సర్పంచ్, నాయకులు

పెద్దకడబూరు: మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో సర్పంచ్ మూలింటి లక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు ప్రజల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన 94 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

పాల్గొని ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రహ్లాదచారి, కో ఆప్షన్ మెంబర్ మహబుబ్‌సాబ్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, ఉపసర్పంచ్ తిక్కయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జోరు వర్షం

మంత్రాలయం: మంత్రాలయంలో తేలికపాటి వర్షం కొనసాగుతోంది. సాయంత్రం నుంచి తెల్లవారుజాము వరకు ఓ మోస్తరుగా వర్షం కురవగా ఉదయం నుంచి సాయంత్రం వరకు తేలికపాటి జల్లులు కురుస్తున్నాయి. మంగళవారం వర్షంతో ప్రజలు ఇళ్లకు పరిమితం కావడంతో జాతీయ రహదారి నిర్మానుష్యంగా మారింది. వీధులన్నీ చిత్తడి చిత్తడిగా మారాయి. నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా స్లాబ్ గోడల్లో నుంచి నీరు కిందకు కారుతోంది. దీంతో పాఠశాల ఆవరణ మొత్తం నీటితో నిండిపోయింది. అధికారులు స్పందించి మరమ్మతు పనులు చేపట్టాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.



మంత్రాలయంలో వర్షం కురుస్తున్న దృశ్యం

లైసెన్స్ లేకుండా ఆటో నడిపితే చర్యలు



ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్‌ఐ సతీష్‌కుమార్

కోసిగి: లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కోసిగి ఎస్ఐ సతీష్‌కుమార్ సూచించారు. మంగళవారం కోసిగి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని నడిపితే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. వాహన కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. ఇటీవల గౌడగల్లు గ్రామానికి చెందిన ఆటో బోల్తా పడి విద్యార్థులు గాయాలైన సంఘటన గుర్తు చేశారు. ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానం చేరుకునే వరకు డ్రైవర్‌దే పూర్తి బాధ్యత అన్నారు.

మొహర్రం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోండి

మండలంలోని వివిధ గ్రామాల్లో కులమతాలకు అతీతంగా జరిగే మొహర్రం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ సతీష్‌కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. క్షణికావేశానికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. ఏఎస్ఐ విజయ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, సిబ్బంది ఉన్నారు.

31న మందకృష్ణ ఆదోని రాక

ఆదోనిరూరల్: ఈనెల 31వ తేదీన ఆదోనిలో జరిగే మాదిగల విశ్వరూప సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు ఆ సమితి మండలాధ్యక్షుడు బండారి గిడ్డయ్య, పట్టణాధ్యక్షుడు గుమ్మల బాలస్వామి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎం.జగన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక మున్సిపల్ గ్రౌండ్‌లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూలై 31న స్థానిక ఆదోని ఇంటర్నేషనల్ ఫంక్షన్‌హాల్‌లో మాదిగల విశ్వరూప సన్నాహక సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆదోని నియోజకవర్గ, గ్రామ, పట్టణ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు బండారి హనుమంతు, ఎంఎస్‌పీ కర్ణాటక రాష్ట్ర కో-ఇన్‌చార్జి ఎస్.వి.నాగప్ప, లక్ష్మన్న, వీరేష్, ఎస్.బాలన్న తదితరులు పాల్గొన్నారు.

ఇనాం భూములు హక్కుదారులకే చెందాలి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండువీరయ్య మాదిగ

కోసిగి: ఇనాం భూములు హక్కుదారులకే చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ కోరారు. మంగళవారం స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఇనాం భూములు కులవృత్తులు చేసుకునే వారికి పంపిణీ చేశారన్నారు. ప్రస్తుతం కోట్లాది రూపాయలు విలువ చేసే ఆ భూములన్నీ అగ్రవర్ణాల చేతుల్లో ఉన్నాయన్నారు. ఆ భూములను ప్రభుత్వం రీసర్వే చేసి హక్కుదారులకు చెందేలా చూడాలని కోరారు. అనంతరం కోసిగి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షులుగా ఎస్.మాణిక్యరాజు, సలహాదారులుగా సొట్టయ్య, మండలాధ్యక్షుడు ప్రదీప్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కర్రెప్ప, ఆర్గనైజింగ్ కార్యదర్శి అయ్యప్ప, కోశాధికారి రాజేష్, ఉపాధ్యక్షులు దుబ్బయ్య, ప్రకాష్, సజ్జలగుడ్డం హనుమంతులతో పాటు 15 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి



స్కూల్ కాంప్లెక్స్ ట్రైనింగ్‌కు హాజరైన ఉపాధ్యాయులు

ఆదోని సెంట్రల్: విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేలా ఉపాధ్యాయులకు సబ్జెక్టుల వారీగా ట్రైనింగ్ ఇస్తున్నట్లు స్కూల్ కాంప్లెక్స్ కోఆర్డినేటర్, పురపాలక ఉన్నత పాఠశాల హెచ్ఎం మల్లికార్జున తెలిపారు. మంగళవారం పురపాలక ఉన్నత పాఠశాలలో హిందీ, సైన్స్, నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో తెలుగు, మ్యాథ్స్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఇంగ్లిషు, సోషల్ సబ్జెక్టులకు ట్రైనింగ్ ఇచ్చారు. పాఠశాలల్లో టోఫెల్ పరీక్షల నిర్వహణ విధానాన్ని వివరించారు. వారంలో ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు వీడియో క్లిప్పింగ్ ప్రదర్శించి, క్లిప్పింగ్ ఆధారంగా ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టాలని సూచించారు. టోఫెల్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. రెండు రోజుల పాటు జరిగే శిక్షణలో.. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన సాగించేలా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

మంత్రాలయం రూరల్: ప్రభుత్వం రూపొందించిన పాఠ్య ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయులందరూ ఆంగ్లంలోనే బోధన సాగించాలని శిక్షకుడు రామ్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం మంత్రాలయం జెడ్పీ పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆంగ్ల బోధన అలవాటు చేయాలన్నారు. నిర్ణీత కాలంలో పాఠాలను పూర్తిచేయాలని తెలిపారు. సీఆర్పీలు భీమేష్, బంగారప్ప, హెచ్ఎం హంపయ్య, ఉపాధ్యాయుడు రామన్న తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం ప్రశాంతంగా జరుపుకోవాలి

మంత్రాలయం రూరల్: మొహర్రం పండుగను అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం సీఐ కార్యాలయంలో మంత్రాలయంలో ముస్లింలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మద్యం తాగి గొడవలు పెట్టుకోవడం, అల్లర్లు సృష్టించడం వంటి వాటికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సర్పంచ్ భీమయ్య, సాబువలి, బడేసాబ్, నూరహ్మద్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవనం లీకేజీ

మంత్రాలయం రూరల్: మంత్రాలయం ఉన్నత పాఠశాల భవనంలో సోమవారం వర్షపు నీటి లీకేజీ కనిపించింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరండాలోని పిల్లర్ల వద్ద పైఅంతస్తు, కింద భాగంలో రెండు చోట్ల లీకేజీ కనిపించింది. వర్షపు నీటితో గోడలు తడిశాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. నాలుగు నెలల క్రితమే రూ.4.38 కోట్లతో నిర్మించిన 24 అదనపు గదులను ప్రారంభించారు. అప్పుడే వర్షపు నీరు లీకేజీ కావడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్కడక్కడ వరండాల్లో వర్షపు నీరు లీకేజీ అవుతోంది. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు హంపయ్య పేర్కొన్నారు.



వర్షపు నీరు లీకేజీతో తడిచిన గోడలు

నాటుసారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ఆదోని రూరల్ : పట్టణంలోని బావోజీ పేటకు చెందిన బోయ శివ మంగళవారం కొండల్లో నాటుసారా తయారు చేసుకుని రోడ్డుపై తీసుకెళ్తుండగా ఇస్వీ బసవేశ్వర స్వామి ఆలయం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. సదరు వ్యక్తి మోసుకెళ్తున్న 15 లీటర్ల నాటుసారా బిందెను స్వాధీనం చేసుకున్నారు. బోయ శివపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

రూ.2లక్షల కర్ణాటక మద్యం పట్టివేత



స్వాధీనం చేసుకున్న మద్యంను చూపుతున్న ఎస్ఐ

కౌతాళం: మండలంలో ఎవరైనా అక్రమ మద్యం విక్రయించినా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నరేంద్రకుమార్ రెడ్డి హెచ్చరించారు. మండల పరిధిలోని కుంటనహాల్ గ్రామ శివారుల్లోని ఈద్గా వద్ద కర్ణాటక రాష్ట్రం బీఎం సుగూరు గ్రామానికి చెందిన బుర్ర పవన్, అశోక్ మంగళవారం కర్ణాటక మద్యంను అక్రమంగా రవాణా చేస్తుండగా సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నట్లు చెప్పారు. వారి వద్ద నుంచి 18 బాక్సులు (మొత్తం 1728 ప్యాకెట్లు) ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.2లక్షల వరకు ఉంటుందన్నారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. మద్యం తరలించేందుకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు ఎస్ తెలిపారు. దాడుల్లో కానిస్టేబుల్ వీరభాస్కర్, వీరేష్, రామచంద్ర, నాగరాజ్ పాల్గొన్నారు.

పెద్దకడబూరు: మండలంలోకి అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ మహేష్‌కుమార్ పేర్కొన్నారు. వివరాలు.. మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామానికి చెందిన సద్దాం ఉసేన్ అక్రమంగా కర్ణాటక మద్యం అమ్ముతున్నట్లు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు తనిఖీలు చేపట్టి 30 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్స్ (90ఎంఎల్) స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వెల్లడించారు.

భూముల పరిశీలన



భూములను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్

ఆదోనిరూరల్: ఆదోని నియోజకవర్గంలోని మేజర్ పంచాయతీ మండిగిరి, కల్లుబావి, పర్వతాపురం, ఇస్వీ, బల్లేకల్, పెద్దతుంబళం గ్రామాల్లోని ప్రయివేట్ ప్లాట్ల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న భూములను మంగళవారం సాయంత్రం ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేకుమార్, తహసీల్దార్ వెంకటలక్ష్మి పరిశీలించారు. భూ రికార్డులను రెవెన్యూ అధికారులతో కలిసి వెరిఫై చేశారు. అన్ని సక్రమంగా ఉంటేనే అనుమతులు ఇస్తామని సబ్‌కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆర్ఐ జయరామిరెడ్డి, సర్వేయర్ వెంకటరమణ, వీఆర్వోలు అల్లాబకాష్, రాజశేఖర్ గౌడ్, చిన్న ఈరన్న, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

నేడు ‘జగనన్న సురక్ష’

కౌతాళం: మండల కేంద్రమైన కౌతాళంలో బుధవారం నేడు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ పాల్‌దినకర్ తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ.. కౌతాళం సచివాలయం-3కు సంబంధించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సచివాలయం ఆవరణలో జరగుసభలో ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు అందజేస్తామని అలాగే తమ సమస్యల గురించి కూడా తెలుపవచ్చన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మంత్రాలయం రూరల్: మంత్రాలయం సచివాలయం -3, చెట్నేహల్లి గ్రామాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మణిమంజరీ తెలిపారు. మండలంలో నేటితో ఈ కార్యక్రమం ముగుస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

కోసిగి: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో కోసిగికి చెందిన కురువ లింగన్న ఓ సంచిలో కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను పెట్టుకుని కూర్చొని ఉండగా తనిఖీ చేసి పట్టుకున్నట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు. మంగళవారం బస్టాండ్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి అనుమానాస్పదంగా కుర్చున్న లింగన్న సంచి తెరిచి చూడగా 75 ఒరిజనల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు ఉన్నాయన్నారు. మద్యం స్వాధీనం చేసుకుని నిందితుడి జేబులో పరిశీలించగా రెండు మట్కా చీటీ గుర్తించి అతని నుంచి రూ.7,250 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, పోలీసులు ఉన్నారు.



నిందితుడి అరెస్ట్ చూపుతున్న పోలీసులు

వరద కాలువతోనే సస్యశ్యామలం



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం శ్రేణులు

కౌతాళం: తుంగభద్ర నదిపై వరద కాలువ ఏర్పాటుతో మండలంలో పొలాలన్నీ సస్యశ్యామలంగా మారుతాయని సీపీఎం సీనియర్ నాయకుడు మల్లయ్య, మండల కన్వీనర్ ఈరన్న అన్నారు. ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు చాల నష్టపోతున్నారని, సామాన్య ప్రజలు బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారని వాపోయారు. తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మిస్తే మండలం సస్యశ్యామలం అవుతుందని, వలసలు తగ్గుతాయన్నారు. ఆదోని డివిజన్‌లో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26 నుంచి 31వరకు ఆదోని నుంచి మహా పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. యాత్రను జయప్రదం చేయాలని మంగళవారం కౌతాళంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

కొలువుదీరిన పీర్లు



మంత్రాలయంలో కొలువైన పీర్లు

మంత్రాలయం రూరల్: మంత్రాలయం సంతవీధిలోని చావిడిలో పెద్దపీర్లను కొలుదీర్చారు. మొహర్రం పండుగ సందర్భంగా పీర్లకు భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. రాత్రి అలాయి గుంత వద్ద భక్తిశ్రద్ధలతో సరిగెత్తు నిర్వహించారు.

మాలపల్లిలో డీఎస్పీ పర్యటన

మంత్రాలయం రూరల్: మంత్రాలయం మండలం మాలపల్లి గ్రామంలో ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య, సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కిరణ్‌బాబుతో కలిసి మంగళవారం రాత్రి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ.. మొహర్రం పండుగను అందరూ ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఘర్షణలకు తావివ్వరాదన్నారు. మద్యం సేవించి ఉద్దేశపూర్వకంగా ఘర్షణలు, అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా ముందుగా తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అక్రమ మద్యం విక్రయిస్తే కఠినంగా శిక్షిస్తామన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ సీతారామయ్య

నేరస్తులను కఠినంగా శిక్షించాలి



పెద్దకడబూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దకడబూరు: మణిపూర్‌లో దళిత మహిళలపై హింసకాండకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం నాయకులు మబ్బు ఆంజనేయ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసకాండను ఖండిస్తున్నామన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రజలకు రక్షణ కల్పించాలన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడి శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. నాయకులు హనుమంతు, గిడ్డయ్య, అమరేష్, రామాంజినేయులు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకుడికి సన్మానం



ఎన్ఆర్ఐ నగేష్‌ను సన్మానిస్తున్న ఆదోని జిల్లా సాధన సమితి నాయకులు

ఆదోనిరూరల్: ఆదోని పట్టణంలో ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ఎన్ఆర్ఐ నగేష్ కాకుబాల్‌ను మంగళవారం ఆదోని జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలో గత కొద్ది నెలలుగా ఎంతో మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు, సంతానలేమి సమస్య ఉన్న వారికి వైద్య సేవలు, గుండె, కిడ్నీ సంబంధిత రోగులకు వైద్యం అందిస్తున్న ఎన్ఆర్ఐ నగేష్ సేవలు ప్రశంసనీయమని ఆదోని జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నూర్‌అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎన్ఆర్ఐ నగేష్ మాట్లాడుతూ.. సామాజిక సేవలో తన వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆదోని జిల్లా సాధన సమితి నాయకులు సయ్యద్ వసీమ్‌సాహెబ్, కుబేర స్వామి, అస్లాం, సత్యనారాయణగుప్తా తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నివారణపై అవగాహన

పత్తికొండ రూరల్: దోమకాటు వల్ల సంభవించే వ్యాధుల నివారణపై వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పత్తికొండ సబ్ జైల్‌లో ఖైదీలకు అవగాహన కల్పించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులను తెలియజేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ వెన్నెల, ఎంఎల్‌హెచ్‌పీ షమీమ్, ఆశావర్కర్, సబ్ జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

బీమా తక్షణ సాయం అందజేత



మృతుడి భార్య పద్మమ్మకు నగదు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెట్టన గౌడ

కోసిగి: మండల పరిధిలోని కందుకూరు గ్రామానికి చెందిన రామలింగయ్య (45) కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కోలుకోలేక మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఆ కుటుంబానికి ప్రభుత్వం వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద మంజూరు చేసిన రూ.10 వేలను వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెట్టన గౌడ చేతుల మీదుగా మృతుడి భార్య పద్మమ్మకు అందజేశారు. మిగతాలి రూ.90 వేలు నగదు త్వరలో నామినీ బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని వారు తెలిపారు.